కర్నూలు | నంద్యాల
వార్త
5 మార్చి 2023 ఆదివారం పేజీలు 4

# ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు : డీయస్పీ

**- సీసీ కెమెరాల పున:రుద్ధరణకు రూ.10 లక్షు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు : డీయస్పీ**



**ఆదోనిటౌన్, మార్చి04, ప్రభాతవార్త ;**
ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు డీయస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెగ్యులర్ విజిట్‌లో భాగంగా డీయస్పీ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయులకు ఎన్నకల బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక మండలి వారికి బూత్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సెయింట్‌జోసెఫ్ పాఠశాల, ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఉంటాయన్నారు. సిబ్బందికి జాగ్రత్తలు, బందోబస్తుపై సూచనలు చేశామన్నారు. రౌడీ, కమినల్ రౌడీషటర్ లను బైండోవర్ చేస్తున్నామ న్నారు. లైసెన్సు ఉన్న వారి తుపాకులను స్వాధీనం చేసుకుంటున్నట్లు చెప్పారు. ఈయనతో పాటు సీఐ శ్రీరామ్, సిబ్బంది ఉన్నారు.

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు :** పట్టణంలో సీసీ కెమెరాలు పున:రుద్ధరణకు మున్సిపల్ కౌన్సిల్ నందు రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డిలకు డీయస్పీ వినోద్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, ఘర్షణలు, దొంగతనాలు జరగకుండా ఉండేలా పట్టణంలో సీసీ కెమెరాల పున:రుద్ధరణకు నిధులు మంజూరయ్యాన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో..
# ఓటు ఎలా వేయాలి.. ఓట్లు ఎలా లెక్కిస్తారు..!



- జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్లు 9,817, గ్రాడ్యుయేట్ ఓటర్లు 1,16,562 మంది
- పోలింగ్ కేంద్రాలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ55, పట్టభద్రులకు 122 కేంద్రాలు

**నంద్యాల విద్య, మార్చి 4, ప్రభాతవార్తః**
**ఓటు ఎలా వేయాలి... ఎలా వేయకూడదు..**
ఈఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీల గుర్తు ఎలక్ట్రానిక్ మిషన్లు ఉండవు. కేవలం బ్యాలెట్ పేపర్లుమాత్రమే ఉంటాయి. అభ్యర్థి పేరు, ఫోటో ఉంటుంది. ఎన్నికల అధికారులు ఇచ్చిన పెన్నుమాత్రమే ఉపయోగించాలి. ప్రాధాన్యత క్రమంలో అందరికంటే ఎక్కువగా ఏవరికి ఓటువేయాలో వారి పేరుకేదురుగా గల గడిలో 1 అనే అంకెను ఎన్నికల అధికారి ఇచ్చిన పెన్నుతో మాత్రమే వేయాలి. ఆ తరువాత మరొకొందరికి ప్రాధాన్యతను బట్టి 2, 3, 4 ఓట్లు వేయవచ్చు. లేదా వేయకుండా వదలివేయవచ్చు. ఒకే అంకెను (నంబరు) ఇద్దరికి వేయరాదు. వేసినచో ఓటు చెల్లదు. 1 నంబరు వేయకుండా 2, 3, 4, 5 ఓటు వేస్తే చెల్లదు. 1,2,3,4, అంకెలు మాత్రమే వేయాలి. రోమన్ అంకెలు వేయరాదు. వేస్తే ఓటు చెల్లదు. అక్షరాలు రాసినా చెల్లదు. అంకెలు కాకుండా రైట్, ఇన్‌టు లాంటి గుర్తులు వేసినా ఓటు చెల్లదు. ఓటింగ్‌కు వెళ్లేటప్పుడు ఎన్నికల సంఘం సూచించిన ఏదో ఒక గుర్తింపుకార్డును తీసుకెళ్లాలి. వీలున్నంతవరకు ఎక్కువ మందికి ఓటు వేయాలి. దీని వల్ల మీరు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన అభ్యర్థికి ఎలాంటి నష్టం రాదు.
**ఎలా ఓట్లు లెక్కిస్తారు:** అన్ని బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను ఒక డ్రమ్ములో కుమ్మరించి వాటిని కలిపేస్తారు. ఏ పోలింగ్ స్టేషన్‌లో ఏవరికి ఎన్ని ఓట్ల వచ్చాయో తెలిసే అవకాశం ఏమాత్రం లేదు. అభ్యర్థి గెలుపునకు చెల్లిన ఓట్లలో సగం కంటే ఒకటి ఎక్కువ రావాలి. తొలుత మొదటి ప్రాధాన్యత ఓట్లను ఏవరికి ఎన్ని వచ్చాయో లెక్కిస్తారు. వీటిని చెల్లిన ఓట్లలో సగం కంటే ఎక్కువ వస్తే అభ్యర్థులు గెలిచినట్లు ప్రకటిస్తారు. అప్పుడు 2, 3, 4, ఓట్లను లెక్కించాల్సిన అవసరం రాదు. మొదటి ప్రాధాన్యత ఓట్లు ఏవరికి సగం కంటే ఎక్కువ రాకపోతే అందరికంటే తక్కువ మొదటి ఓట్లు వచ్చిన వారిని (ఎలిమినేట్) తొలగిస్తారు. అతని రెండవ ఓట్లను మిగిలిన వారికి ఏవరికి ఎన్నివచ్చాయో లెక్కించి కలుపుతారు. ఇప్పుడు ఏ అభ్యర్థికైనా ప్రాధాన్యత ఓట్లు వస్తే అతడు గెలిచినట్లు ప్రకటిస్తారు. అప్పటికి సగం కంటే ఎక్కువ రాకపోతే తరువాత ఓట్లు వచ్చిన వారిని తప్పించి ఆతని రెండవ ప్రాధాన్యత ఓట్లును లెక్కించి కలుపుతారు. చివరిదాక సగం కంటే ఎక్కువ రాకపోతే ఎలిమినెట్ కానీ చివరి అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటిస్తారు. మనం మొదటి ఓటు వేసిన అభ్యర్థి పోటీ నుంచి ఎలిమినెట్ అయితే అతని 2, 3, 4 ఓట్లు లెక్కిస్తారు. ఓట్లు లెక్కించే విధానంలో ఉన్నతాధికారులు ఒక ప్రణాళిక బద్ధంగా అందరి సమక్షంలో లెక్కిస్తారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13వ తేదిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎన్నికలు నిర్వహించనున్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం మొదలయింది. ఉమ్మడి జిల్లాలో నంద్యాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 30 పోలింగ్ కేంద్రాల్లో 4,426 మంది ఓటర్లు నమోదయ్యారు. వీరిలో పురుషులు 2806, స్త్రీలు 1619, థర్డ్‌జండర్ ఒకరు. కర్నూలు జిల్లాలో 25 పోలింగ్ కేంద్రాల్లో 5391 మంది ఓటర్లు ఉండగా పురుషులు 2989 మంది, స్త్రీలు 2402 మంది ఉన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వివరాల మేరకు నంద్యాల జిల్లాలో 56 పోలింగ్ కేంద్రాలు ఉండగా 54,929 మంది ఓటర్లుగా నమోదుచేసుకోగా అందులో పురుషులు 38,695 మంది, మహిళలు 16230 ఉండగా థర్డ్ జండర్ 4 ఉన్నారు. కర్నూలు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాల్లో 61,633 మంది ఉండగా ఇందులో పురుషులు 42,040 మహిళలు 19,592 మంది థర్డ్ జండర్ 1 ఓటర్లుగా ఉన్నారు. ఈఓటర్లకు ఓటరు స్లిప్పులను ఈనెల 7వ తేదిలోపుల వాలంటీర్ల ద్వారా ప్రతిఇంటికి చేర్చాలని జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీచేశారు.**

# భూమిరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి

**కర్నూలు న్యూసిటి, మార్చి 4, ప్రభాతవార్తః**
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేయడం జరుగుతుందని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్య క్షులు సోమిశెట్టి పిలుపునిచ్చారు. శనివారం భూమిరెడ్డి రామగోపాల రెడ్డి, పాణ్యం ఇంచార్జీ గౌరు చరితారెడ్డితో పాటు రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల, నగరంలోని టౌన్ మోడల్‌స్కూల్, పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈసందర ్భంగా పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మన పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి జిల్లాలో మొత్తం అన్ని నియోజకవర్గాల్లో పర్యటించారని, నియోజకవర్గ ఇంచార్జీలు, ముఖ్యనేతలతో కలిసి తన గెలుపుకోసం కృషిచేయాల్సిందిగా కోరారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ రాక్షస పాలన కొనసాగుతుందని ఈ అప్రజాస్వామిక పాలనకు చరమగీతం పాడాలంటే ఈఎన్నికల్లో మన పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు చాల అవసరమన్నారు. పాఠశాలలు, హాస్పటల్స్ నందు పట్టభద్రులైన ఓటర్లను కలువడం జరిగిందని వారు కూడ జగన్ పాలనపై పూర్తి అస మ్మత్తితో ఉన్నారని ముఖ్యంగా ఉద్యో గులు వారే స్వయంగా చెబుతున్నా రంటే ఈరాష్ట్ర ముఖ్యమంత్రి వారికి ఎంత ద్రోహం చేశారో తెలుసో ్తంద న్నారు. జగన్ అధికారబలం ఉందని పోలీసులను అడ్డుపెట్టుకొని అడ్డ దారుల్లో గెలువాలని ప్రయత్నం చేస్తారని అలాంటి ప్రయత్నాలను మన కార్యకర్తలు తిప్పికొట్టాలనా ్నరు. భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులైన ఓటర్లకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినచో మీ సమస్యల కోసం పోరాడుతానని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు సత్రం రామకృష్ణుడు, నాగరాజు యాదవ్, చంద్రకళాబాయి, ఆశాలత, రామాంజనేయులు, షెక్షావలి, ప్రభా కర్‌యాదవ్, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, పార్టీ నాయకకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నంద్యాల్లో..
# పోలీసుల నిర్లక్ష్యం..!

- పోలీస్‌స్టేషన్‌లో భద్రతగా వుండాల్సిన.. రికార్డులు నడిరోడ్డుపై..!





**నంద్యాల క్రైం, మార్చి 4, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా కేంద్రంలోని టూటౌన్ పిఎస్ పోలీసుల నిర్లక్ష్య వైఖరీ చాటుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో భద్రతగా ఉండాల్సిన రికార్డులు నడి రోడ్డుపై ప్రజలకు దర్శనమి చ్చాయి. పోలీసులంటే ప్రజలకు భద్రత... విధి నిర్వ హణలో భద్రతను అలసత్వం వహించారు. నడిరోడ్డుపై పడివున్న రికార్డులలో నిందితుల పోటోలు, ఇతరత్రా రికార్డులు, ఎఫ్ఐఆర్ కాఫీలు, జడిఆర్, బెయిల్‌పేపర్లు నిందితుల పత్రాలు రోడ్డుమీద పడ్డాయి. రికార్డులను చూసిన జనం ఒక్కసారిగా మండిపడు తున్నారు. ప్రజల మానధన కాపాడాల్సిన పోలీసులే ఈదారుణానికి ఒడిగడుతున్నట్లు ప్రజలు అరోపిస్తున్నారు. ప్రజల్లో పోలీసులు నమ్మకాన్ని కలిగించాలని ఉన్నతాధికారులు పదేపదే చెబుతున్నా వారి అదేశాలను ఖాతరుచేయడం లేదని ఒక్కసారిగా బయటపడింది. తప్పుచేస్తే మందలింపు చేసే పోలీసులే రికార్డులను రోడ్లపై పారవేయడం అనేది క్షమించ రాని నేరం. టూటౌన్ పోలీస్టేషన్ కూతవేటు దూరంలోనే ఫైర్ అఫీసు ప్రాంతంలో రికార్డులు పారవేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో "నిఘా నేత్రాలు" తోడ్పాటు

**- జిల్లా కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టరు, ఎస్పీ**



**నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్తః**
శాంతి భద్రతల పర్యవేక్షణ సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వాటి ప్రాధాన్యతను చాల విషయాల్లో సాక్ష్యాలుగా పనికివస్తున్నాయని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. పట్టణంలో ఏఏ చోట్ల సిసి కెమెరాలున్నాయి. వాటి యొక్క పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు దొంగతనాలు, కిడ్నాప్ కేసుల్లో చైన్‌స్నాచింగ్ కేసుల్లో సిసి కెమెరాలే కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. జాతీయ రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాల్లో కీలక సాక్ష్యాలను పోలీసులు సేకరించగలుగుతు న్నారు. నిఘా నేత్రాలు ఉన్న ప్రాంతాల్లో నేరగాళ్ల ఆటలు సాగవని తెలియజేస్తు దొంగతనం కేసులను యాక్సిడెంట్ కేసులను శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కేసుల్లో వీటి పాత్ర ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈవ్‌టీజింగ్ కేసుల విషయంలోను అసాంఘీక కార్యకలాపాల పాత్రలో నిఘానేత్రాల వల్లఅడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఈనిఘా నేత్రాలు పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లల్లో సమస్యాత్మ కమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోఅదనంగా అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేస్తున్నటు ్ల కలెక్టరు ఎస్పీలు తెలిపారు. నంద్యాల పట్టణంలోని వచ్చి వెళ్లె ప్రతివాహనాన్ని, ప్రతివ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించే విధంగా వాటి పనితీరు ఉంటుందని ఈనిఘా నేత్రాల ద్వారా దొంగలు, దోపిడీదారులు తెలుసుకోవచ్చన్నారు. నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి



**మంత్రాలయం, మార్చి 4, ప్రభాతవార్త :**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై తెలంగాణ హైకోర్టు జడ్జి వెంకటేశ్వర్‌రెడ్డి శనివార ం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, పటు ్టవస్త్రాలు, పరిమళ ప్రసాదం, ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి
# రూ.5.40లక్షల ఆదాయం



**బేతంచెర్ల, మార్చి4, ప్రభాతవార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి వివిధ రూపాల్లో భక్తులు చెల్లించిన మొక్కుల ద్వారా రూ.5,40,430ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు తరలిరావడం జరిగింది. స్వామివారి సేవా టిక్కెట్లతోపాటు వసతి గదుల అద్దె, వివిధ లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. ప్రతిఒక్క భక్తుడు కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ స్వామివారిని దర్శించుకోవాలని ఈవో పాండురంగారెడ్డి కోరారు.

# కౌంట్ డౌన్ స్టార్ట్..!

- గోనె సంచుల గోల్‌మాల్ గూడు పుఠాణీపై అధికారుల విచారణ
- ఆరంభం... రైతులను విచారిస్తేనే నిజాలు వెలుగులోకి వస్తాయి ; సర్పంచ్

**మిడుతూరు, మార్చి04, ప్రభాతవార్త ;**
కౌంట్ డౌన్ స్టార్ట్ .. గోనె సంచుల గోల్‌మాల్ గూడు పుఠాణీపై అధికారుల విచారణ ఆరంభమయ్యింది. క్షేత్రస్థాయిలో అధికారులు విచారణ చేపట్టే దిశలో అడుగులు వేస్తున్నారు. రైతులను విచారిస్తే గానీ అసలు నిజాలు వెలుగులోకి రావని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని క్వొన గ్రామల్లో 2020-21 సంవత్సరంలో మండల ఐక్య సంఘం అధికారుల తరపున పంట కొనుగోలులో రైతులకు అందాల్సిన గోనెసంచులు అందలేదని, విషయం తలముడిపి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు సీతారామరెడ్డి, కాతా అంకిరెడ్డిలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే డీఆర్డఈఏ పీడీ శ్రీధర్ స్పందించిన గోనె సంచులు గోల్‌మాల్‌పై విచారణ అధికారులుగా ఏరియా కో ఆర్డినేటర్ దేగలయ్య, జిల్లల ప్రాజెక్ట్ మేనేజర్ "దానమయ్యలను నియమించారు. ఇందులో భాగంగా విచారణ అధికారులు శనివారం తలముడిపి గ్రామాన్ని సందర్శించి విచారణ ప్రారంభించారు. మొదట రైతు భరోసా కేంద్రంలో గ్రామాఖ్య సంఘం బుక్ కీపర్‌లను, మహిళలను, సంచుల వ్యవహారంపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు సంబంధించి పేర్లను సెల్ నంబర్‌లను వారి సమాచారం పూర్తిస్థాయిలో మాకు అందజేయాలని వెలుగు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం తలముడిపి గ్రామంలో రైతులతో ముఖాముకి విచారణ చేపడతామని అధిఆరులు చెప్పారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుతో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

## - టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి



**కౌతాళం, మార్చి04, ప్రభాతవార్త ;**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్‌లు ఓటుతో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రమైన కౌతాళంలోని జెడ్పీ పాఠశాల, ప్రతిభ స్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాల్లో పాలకుర్తి తిక్కారెడ్డి, ఎన్నికల అబ్జర్వర్ భీమవరం కోళ్ల నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్ ఇస్తామన్న మాట నిలుపుకోలేక పోయిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి మార్చి 13న జరిగే విద్యావంతుడైన పశ్చిమ రాయలసీమ పట్టభద్రులైన టీడీపీ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు, రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్, రమేష్‌గౌడ్, బాపురం వెంకట్‌రెడ్డి, కె.రామాంజనే యులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శివమూర్తి, రహమాన్, ఐటీడీపీ ఉపాధ్యక్షులు మంజునాథ్, దిద్ది ఉసేని, నభిసాబ్, తిక్కయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న సన్నిదిలో హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి04, ప్రబాతవార్త**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను ఏపి హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణరావు కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఈఓ ఎస్.లవన్న, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకు న్నారు. తదుపరి అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజే సారు. తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలను అందజేసారు.

# జ్యువెలరీ ప్రేమికుల కోసం పునఃప్రారంభించిన జోయాలుక్కాస్

**కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్తః**
మార్చి 23 వరల్డ్ ఫెవరెట్ జ్యువెలరీ బ్రాండ్ జోయాలుక్కాస్ సమీకరణ తరువాత తమ పోషకుల కోసం కర్నూలులో తమ జోయాలుక్కాస్ కర్నూలు షోరూం ద్వారాలను పునఃప్రారంభించడం జరిగిందన్నారు. సిగ్నేచర్ జోయాలుక్కాస్ ప్రపంచస్థాయికి చెందిన డిజైన్‌లో పొందిన ఈఆధునిక షోరూం ప్రీమియం సదుపాయాలు, సౌకర్యాలను కలిగి ఉంది. జువెలరీ ప్రేమికుల కోసం ఆనందకరమైన గొప్పషాపింగ్ అనుభవాన్ని ఇవ్వడానికి సిద్దంగా ఉంది. ఈషోరూం కర్నూలు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని కావాలిసినంత, షాపింగ్, పార్కింగ్ ప్రదేశంతో పాటు అధునిక అలంకరణ కలిగి ఉంటుంది. జోయాలుక్కాస్ పునః ప్రారంభం సందర ్భంగా మేనేజింగ్ డైరెక్టరు, జోయాలుక్కాస్ గ్రూప్ వారు మాట్లాడుతూ సాటిలేని జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని కేటాయించడానికి కట్టుబడ్డామన్నారు. ప్రతి కొనుగోలుపై గ్యారెంటిగా ఉచిత బహుమతులు లభిస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా విలక్షణమైన, కొత్త కలెక్షన్స్ అన్వేషించడానికి కస్టమర్ షోరూంను సందర్శించవచ్చు. మావద్ద ఉత్తేజభరితమైన ప్రత్యేకమైన అఫర్స్, ఉచిత బహుమతులున్నాయన్నారు. కర్నూలు షోరూం పునఃప్రారంభోత ్సవం సంబరాల్లో చేరడానికి నేను జ్యువెలరీ ప్రేమికులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆనందకరమైన జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని ఆనందించండి.



# భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టాపన

**- దేవాలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం అందించిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**

**చిప్పగిరి, మార్చి 4,ప్రభాతవార్త** మండలంలోని కుందనగుర్తి గ్రామంలో శనివారం ఉదయం 7గంటలకు గ్రామప్రజలు,భక్తుల మధ్య చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టాపన,పోతప్ప విగ్రహ ప్రతిష్టాపన వేద పండితులతో హోమాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. శనివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టాపన వల్ల గ్రామంలో మంచి వర్షాలతో,మంచి పాడిపంటలు పండి రైతులందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. సర్పంచ్ పురుషోత్తం ఆద్వర్యంలో గ్రామప్రజలు,టిడిపి నాయకులు కోట్ల సుజాతమ్మను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పురుషోత్తం కుమారుడు జన్మదిన వేడుకలను నాయకుల సమక్షంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వినర్ లాయర్ షేక్షావలి, మాజీ జడ్‌పిటిసి మీనాక్షినాయుడు, రఘు ప్రసాద్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు,బెల్డోన సతీష్,మాజీ కన్వినర్ కిష్టప్ప,బంటనహాల్ సురేష్, టిడిపి సీనియర్ నాయకులు తిమ్మయ్య,కొండ నెట్టప్ప,నరసింహులు, హేమాంజనేయులు,కొండా రాము,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలి

**హొళగుంద,మార్చి 4,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఎమ్మెల్సీ తాలుక ఇంచార్జ్ రాజారెడ్డి,ఎంపిపి తనయుడు,ఎమ్మెల్సీ మండల ఇంచార్జ్ ఈసాలు అన్నారు. శనివారం హొళగుందలోని కెజిబివి పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్,తహాశీల్దార్,ఎంపిడిఓ,ఆర్‌బికె, ఎన్‌ఆర్‌ఈజిఎస్,ఎంఈఓ కార్యాయాలు, ప్రభుత్వ హాస్పిటల్,సచివాలయం-4లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.మల్లికార్జున,ఎస్‌కె గిరి,ఎంపిటిసి శివన్న, కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్,సీనియర్ నాయకుడు రామకృష్ణ,లింగంపల్లి యువ నాయకులు మౌనేష్, పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎద్దులదొడ్డి రైల్వే గేటు వద్ద కర్ణాటక మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రామలింగయ్యపల్లె గ్రామానికి చెందిన మంగ సుంకన్న,మంగ సువర్ణ,రాగిరి రవణమ్మ,రాగిరి శివమ్మలు బళ్లారి నుండి కర్ణాటక మద్యాన్ని లగేజీ బ్యాగులలో రైళ్లలో తీసుకొచ్చి



ఎద్దులదొడ్డి రైల్వేస్టేషన్‌లో దిగి తమ గ్రామానికి ఆటోలో వెళ్లేందుకు ఆటో కోసం నిరీక్షిస్తుండగా తమకు రాబడిన పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుండి 480ఒరిజినల్ చాయిస్,డీలక్స్ విస్కీ,90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్స్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా"సందే మాధవరావును గెలిపించండి

**ఆలూరు,మార్చి 4,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా"సందే మాధవరావును గెలిపించాలని హైకోర్టు న్యాయవాది కోరి చంద్రశేఖర్ కోరారు. శనివారం పట్టణంలోని వివిధ ఉన్నత పాఠశాలలు,కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా సందే మాధవరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా సందే మాధవరావు 11సం॥ల క్రితం స్వచ్ఛంధ పదవీ విరమణ చేసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఎన్నికల బరిలో నిలిచారన్నారు. కావున సందే మాధవరావును ప్రతిఒక్క ఉపాధ్యాయుడు గెలిపించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా హరిప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కెఈ శ్యాంబాబు సుడిగాలి పర్యటన

**మద్దికెర,మార్చి 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరతో పాటు అగ్రహారం గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కెఈ శ్యాంబాబు వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, గ్రాడ్యుయేట్ విద్యార్థులను కలవడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి వేయాలని కోరారు. ఈ సుడిగాలి పర్యటన చూసి లోకల్ వైసిపి నాయకులు సాయంత్రం గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు రాజన్న,ధనుంజయుడు,లక్ష్మీనారాయణ, రంగయ్య, చంద్రశేఖర్‌గౌడ్,గద్దం రామాంజి,విఠోబా,పెరవలి రామాంజనేయులు తదితరులున్నారు.



## ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

**హొళగుంద,మార్చి 4,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకలైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి రామాంజిని,హొళగుంద సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారెప్ప,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్,ఏఐటియుసి నాయకులు శివలు అన్నారు. సిపిఐ,ఏఐఎస్ఎఫ్,ఏఐటియుసి ఆద్వర్యంలో శనివారం మండల కేంద్రమైన హొళగుందలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహం, రాజనగర్ ప్రాథమిక పాఠశాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తున్న కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బనగానపల్లెకు చేరుకున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర

**అవుకు, మార్చి4,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై.కె.విశ్వనాథ్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సంగ్రామ పాదయాత్ర శనివారం బనగానపల్లెకు చేరుకుంది.తాడిపత్రి నుండి విజయవాడకు జరుగుతున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర నాల్గవ రోజు బనగానపల్లెలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ముందుకు నడిపించారు.ఈ సందర్బంగా డాక్టర్ వై.కె.విశ్వనాథ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలను ఎన్నికలలో వాడుకుని తరువాత తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తుందని ఆయన తెలియజేశారు.మార్చి 15న విజయవాడలో రహదారులను దిగ్బంధం చేసి ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆయన తెలియజేశారు.2024 ఎన్నికల్లో మాదిగలందరూ కలిసి కేంద్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.మాదిగల రిజర్వేషన్ వర్గీకరణ కోసం మహాజన సోషలిస్ట్ పార్టీ ఏర్పడిందని ఆయన తెలియజేశారు. కొలిమిగుండ్ల ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు మాదిగ,మునయ్య,పెద్దమునయ్య,ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు శివన్నారాయణ మాదిగ, నంద్యాల జిల్లా ఎంఎస్‌పీ అధ్యక్షులు కోల కళ్యాణ్,ఎంఎస్‌పీ జిల్లా నాయకులు కత్తి ఓబులేసు,బనగానపల్లె ఇన్‌చార్జ్ మూలింటి పెద్దమునయ్య,అవుకు మండల ఇన్‌చార్జ్ మద్దిలేటి,రాజు,అవుకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సాత్రి రామచంద్రుడు, రాము,శ్రీనివాసులు,బోడెమ్మనూరు రమణ,శివకృష్ణ,వెంకటేశ్వర్లు,హరికృష్ణ,కల్లూరు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

**బనగానపల్లె, మార్చి4,ప్రభాతవార్త:** మహిళలు ముఖ్యంగా విద్యార్థినిలు ఉన్నత న్యాయస్థానాలు ప్రవేశపెట్టిన మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని బనగానపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఆర్.జగన్నాథరెడ్డి తెలియజేశారు.శనివారం బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బనగానపల్లె మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఫ్రీ లీగల్ కౌన్సిల్ ఆజాం హుసేన్,మండల లీగల్ సభ్యులు కె.నరసింహారెడ్డి మరియు అల్లావుద్దీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆజాం హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలతోపాటు న్యాయస్థానాల్లో ఉచితంగా న్యాయ సహాయం పొందేందుకు పలు అవకాశాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ముఖ్యంగా విద్యార్థి దశ నుండి పలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వీటి వల్ల తమ కుటుంబాలు కాని,తమ ఇరుగు పొరుగు వారి కాని ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లకుండా మండల న్యాయసేవాధికార సంస్థల ద్వారా సత్వర న్యాయం ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు.అలాగే పలు అంశాల పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు టిఆర్ జగన్నాథరెడ్డి,రఘురామిరెడ్డి,అల్లావుద్దీన్,నరసింహారెడ్డి,కళాశాల అధ్యాపకులు బడేసాలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.నేటి నుండి వారం రోజులపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోర్టు సిబ్బంది భారతీదేవి తెలియజేశారు.

## గ్రామాల్లో ముమ్మరంగా టీడీపీ ఎమ్మెల్సీల ప్రచారం

**బేతంచెర్ల, మార్చి4,ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ బలపరిచిన భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆర్‌ఎస్ రంగాపురంలోను,రవీంద్ర నాయక్ ముసలాయిచెరువు,మర్రికుంట,వెంకటగిరి గ్రామాల్లో,షేక్షావలి చౌదరి పట్టణంలోను ప్రచారం నిర్వహించారు. మండలంలో ఒక్క ఓటు ఉన్న గ్రామాలను సైతం నాయకులు వదలకుండా ప్రచారం నిర్వహిస్తున్నారు.అరాచక ప్రభుత్వానికి విద్యావంతులైన పట్టభద్రులు ఓటుతో బుద్ధి చెప్పాలని వారు కోరుతున్నారు.ఆయా కార్యక్రమాలలో టీడీపీ నాయకులు తిరుమలేష్ చౌదరి,బుగ్గానిపల్లె రమేష్,ఉన్నం చంద్రశేఖర్,ఉన్నం సుధాకర్,కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్,నాయకులు లొడ్డ శేఖర్,గుడిసె మద్దిలేటి,ఆవుల రామకృష్ణ,టైలర్ రాముడు,సిమెంట్‌నగర్ రాముడు,విజయ్,పుల్లయ్య,రామకృష్ణ,యల్లస్వామి,ఈరన్న,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**పత్తికొండ, మార్చి4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవనబండ జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు వాల్మీకి అంజనమ్మ జ్ఞాపకార్థం మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలంటే భయపకుండా బాగా చదివి మంచి మార్కులు సాధించి స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామీణ విద్యార్థులను విద్యలో మంచిగా ప్రోత్సహిస్తే ఉన్నతస్థాయికి వెళతారని ఆయన అన్నారు.దేవనబండ విద్యార్థులు ప్రతి విద్యాసంవత్సరంలో మంచి మార్కులు సాధించి దేవనబండ గ్రామానికి మంచి పేరు తీసుకువస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలి

**ఆదోని రూరల్,మార్చి 4,ప్రభాతవార్త :** పెట్రోల్ బంకుల యాజమాన్యం వారు ప్రభుత్వం నియమించిన నిబంధనలను తప్పక పాటించాలని తహాశీల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం తహాశీల్దార్ వెంకటలక్ష్మి, పౌరసరఫరాల శాఖ ఉప తహాశీల్దార్ వలిభాషల ఆద్వర్యంలో పట్టణంలోని పెట్రోల్ బంకులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ వెంకటలక్ష్మి



మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 18పెట్రోల్ బంకులు ఉండగా ఇప్పటివరకు 08పెట్రోల్ బంకులు తనిఖీలు చేశామన్నారు. మిగిలిన 10పెట్రోల్ బంకులు త్వరలో తనిఖీలు పూర్తి చేస్తామన్నారు. తనిఖీల్లో భాగంగా ఆదోని పట్టణంలో తిమ్మారెడ్డి బస్టాప్ సమీపంలో లక్ష్మీకాంత్ రెడ్డి పెట్రోల్‌బంకును తనిఖీ చేయగా పెట్రోల్ బంకులో ఉండవలసిన బాత్‌రూం, తాగునీరు,ఉచిత గాలి సదుపాయం,కార్బన్ డయాక్సైడ్ సిలిండర్,రిజిస్ట్రేషన్, రికార్డ్స్,పెట్రోల్,డీజిల్ నాణ్యత,ధరల పట్టిక పరిశీలించగా ఫైర్ సేఫ్టీపై మరింత నాణ్యత పెంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంకు నందు ఏదైన కంప్లైంట్ ఉంటే 1967 కమాండ్ కంట్రోల్ రూం,స్థానిక తహాశీల్దార్‌కు కాల్ చేసి కంప్లైంట్ చేయవచ్చన్నారు.

## మాల వెంకటేష్‌పై కౌంటర్ కేసు పెట్టడం దారుణం..

**ఆలూరు,మార్చి 4,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలోని మాల సామాజిక వర్గానికి చెందిన మాల వెంకటేష్‌పై అగ్రకులస్తులు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న మాల వెంకటేష్‌పై కౌంటర్ కేసు పెట్టడం దారుణమని మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు సి రంగయ్య అన్నారు. శనివారం హొళగుంద పోలీస్‌స్టేషన్‌కు వచ్చి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాడికి సంబంధించి అసలు సెక్షన్‌లు కూడా సరిగా లేవని ఎందుకు దళితుల మీద అంత వివక్షత అని ప్రశ్నించారు. మాల వెంకటేష్ మీద పెట్టిన కౌంటర్ కేసు ఏ ఆధారాలతో పెట్టారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్,దాడికి సంబంధించిన వీడియో,ఆడియోలు,ఫోటోలు,మెడికల్ సర్టిఫికేట్లు అన్ని ఆధారాలతో ఎస్‌సి కమీషన్‌ను ఆశ్రయిస్తామన్నారు. ఈ కేసుని ప్రత్యేక కమీషన్ వేసి నిజనిర్ధారణ చేసేలా,దోషులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు మాలమహానాడు పోరాటం చేస్తుందన్నారు.మాల వెంకటేష్‌కు న్యాయం జరగని పక్షంలో అత్యున్నతన్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. అలాగే ఆలూరు ప్రాంతంలో దళితులపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై సోమవారం కర్నూలు జిల్లా ఎస్‌పిని కలుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా నాయకులు మల్లేష్,యూత్ నాయకులు బలరాం,రాముడు,వీరేష్,హెబ్బటం శీను,హెబ్బటం వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్‌పిటిసి జన్మదిన వేడుకలు

**చిప్పగిరి,మార్చి 4,ప్రభాతవార్త :** చిప్పగిరి మండల జడ్‌పిటిసి విరుపాక్షి 54వ జన్మదిన వేడుకలు శనివారం ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల అభిమానులు,వైసిపి నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవం సందర్భంగా గుంతకల్లులోని అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిప్పగిరిలో భోగేశ్వర దేవాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి గ్రామప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తన అభిమానులు తెచ్చిన బారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకలకు హాజరైన అందరికి అన్నదానం ఏర్పాటు చేయించారు. అనంతరం జడ్‌పిటిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తనపై ఇంతటి అభిమానం చూపిస్తున్న మీ అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మీ అభిమానం ఎల్లవేళల నామీద ఇలాగే చూపాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. మనందరం ఒకే తాటిపైకి వచ్చి జగనన్నకు అండగా నిలబడి రాబోయే 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ఒక సైనికుడిలా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు పయనించుటకు చేయిచేయి కలుపుకుని అందరు కృషి చేద్దామన్నారు. ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైసిపి పార్టీని 175/175స్థానాలు గెలిపిస్తాయన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి ఒక్క ఇంటికి కూడా లబ్ది చేకూరిందని ఎవరు కూడా జగనన్నను మరిపోకూడదని మరోసారి ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తన అభిమానులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు,బివిఆర్ యూత్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా అంతర్‌రాష్ట్ర వాలీబాల్ పోటీలు ప్రారంభం

**దేవనకొండ,మార్చి 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని కొలువుదీరిన దిగంబర దివానే మూగితాత 38వ ఉరుసు సందర్బంగా దేవనకొండ వాలీబాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన అంతర్‌రాష్ట్ర వాలీబాల టోర్నమెంట్ పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అంతర్‌రాష్ట్ర వాలీబాల్ పోటీలను దేవనకొండ జడ్‌పిటిసి రామకృష్ణ,ఎస్ఐ భూపాలుడు, వ్యవసాయాధికారి సురేష్‌బాబులు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలు ఆడడం వల్ల వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. ముఖ్యంగా క్రీడలు శారీరకంగా,మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా భావించి క్రీడల్లో రాణించాలన్నారు. మొదటిరోజు దేవనకొండ వర్సెస్ కుంకనూరు మరియు కైరుప్పుల వర్సెస్ దేవనకొండ అగ్రికల్చర్ టీంలు తలపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 15టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.40,016లు జడ్‌పిటిసి రామకృష్ణ,రెండో బహుమతి రూ.30,016లు దేవనకొండ డిఫెన్స్ ఒల్లర్స్,మూడో బహుమతి రూ.20,016లు నీలి ధృవ తేజ సాఫ్ట్‌వేర్,నాల్గో బహుమతి రూ.10,016లు ఎస్ వెంకట్‌రెడ్డి,ఐదో బహుమతి రూ.8016లు నయార పెట్రోల్ బంకు దేవనకొండ వారు అందచేస్తున్నట్లు తెలియజేశారు.

## విధుల పట్ల అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

**బనగానపల్లె, మార్చి4,ప్రభాతవార్త:** ఉద్యోగి తన విధుల పట్ల అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు అన్నారు.శనివారం స్థానిక సీఐ కార్యాలయంలో శివకుమారి అనే మహిళా పోలీస్‌కు సీఐ సుబ్బరాయుడు నగదు రివార్డును అందించారు.ఈ సందర్భంగా సీఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే శివకుమారి అనే మహిళా పోలీస్ పోలీస్‌స్టేషన్ లోని రికార్డ్స్ అప్‌డేట్ చేయడం,శివరాత్రి రోజు యాగంటి గుడిలో భక్తుల క్యూలైన్ నిర్వహణలో మరియు పెద్దమ్మ తల్లి దేవరలోను ఎంతో కష్టపడి శ్రమకోర్చి తన డ్యూటీ పట్ల నిబద్ధతతో పనిచేసినందుకు పై అధికారుల ఉత్తర్వుల మేరకు సీఐ సుబ్బరాయుడు మరియు ఎస్ఐ పి.రామిరెడ్డిలు నగదు రివార్డు ఇచ్చి శివకుమారిని ప్రోత్సహించారు.అలాగే శివకుమారి భవిష్యత్‌లో ఎంతో ఉన్నతస్థాయికి ఎదగాలని వారు ఆకాక్షించారు.

## సేంద్రియ ఎరువుల ద్వారా అధిక దిగుబడులు

**అవుకు, మార్చి4,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కొండమనాయునిపల్లె గ్రామంలో శనివారం వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ వేరుశనగ పంటలో నాణ్యమైన దిగుబడులు పొందేందుకు పంటసాగులో సేంద్రియ మరియు కృత్రిమ వ్యవసాయ పద్దతులను అవలంభించాలని పురుగు మందుల వాడకం తగ్గించి సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని దీని వల్ల పర్యావరణంను రక్షించడమే కాకుండా మిత్ర పురుగులను కూడా సంరక్షించగలమని తెలిపారు.రసాయన ఎరువుల వాకడం తగ్గించి సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు,వానపాముల ఎరువు ద్వారా భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులు పొందగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శారద మరియు గ్రామరైతులు పాల్గొన్నారు.

## వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం ప్రచారం ఉధృతం చేసిన వైకాపా శ్రేణులు

**బేతంచెర్ల, మార్చి4,ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైకాపా బరిలోకి దించిన వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,వైకాపా నాయకులు చంద్రారెడ్డి,బాబుల్‌రెడ్డి ఊరురా ప్రచారాన్ని శనివారం ఉధృతం చేశారు.మండలంలోని బలపాలపల్లె, కొలుములపల్లె గ్రామాల్లోను,గూటుపల్లె,తవిసికొండ,ఉసేనాపురం గ్రామాల్లోను ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, చంద్రారెడ్డి,బాబుల్‌రెడ్డిలతోపాటు ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టభద్రుల ఓటర్ల ఇంటికి వెళ్లి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని కోరారు.రాష్ట్రంలో అధిక పెట్టుబడులతో యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు.మరింత మెరుగైన పాలనతోపాటు ప్రతిఒక్కరిలో ఆర్థిక స్వావలంబన సాధించడం వైసీపీతోనే సాధ్యమవుతుందని విద్యావంతులైన పట్టభద్రులు గుర్తించాలన్నారు.మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వారు కోరారు.గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,వైకాపా నాయకులు గూని నాగరాజు,తిరుమలేశ్వరరెడ్డి,ఎం.రామానాయుడు,ముర్తుజావలి,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పావన నృసింహస్వామి కళ్యాణోత్సవం

**బనగానపల్లె, మార్చి4,ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణం రవ్వలకొండ పై స్వయంభుగా వెలసిన శ్రీ పావన నరసింహస్వామి కళ్యాణోత్సవం శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ వ్యవస్థాపకుడు,ప్రధాన అర్చకుడు శ్రీ బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణోత్సవ కార్యక్రమంలో ముందుగా శ్రీ చెంచులక్ష్మి సమేత శ్రీవారికి కళ్యాణం అనంతరం సుదర్శన హోమం వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి ఉత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భగా శ్రీ పావన నరసింహమూర్తి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తయినప్పటి నుండి ఇప్పటి వరకు దేవస్థానంలో 11సార్లు భక్తుల సహకారంతో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించామని తెలిపారు.కళ్యాణోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరుకు చెందిన ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ వై.వి.సూర్యప్రకాష్‌రెడ్డి ఉచిత వైద్యశిబిరం నిర్వహించి మందులను అందజేశారు.

## జర్నలిస్టులపై దాడులు సిగ్గుమాలిన చర్య

**తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త :** జర్నలిస్టులపై దాడులు సిగ్గుమాలిన చర్య అని ఏపియుడబ్ల్యూజె గౌరవ అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి,మండల అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు నాగేంద్ర,మండల కార్యదర్శి ఇమాములు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో కోడుమూరు విశాలాంధ్ర విలేకరిపై చేసిన దాడికి నిరసనగా ఏపియుడబ్ల్యూజె ఆద్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం నందు తహాశీల్దార్ రవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజె గౌరవ అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి,మండల అధ్యక్షులు నాగేంద్రలు మాట్లాడుతూ కోడుమూరు ఎమ్మెల్యే అనుచరుడు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే న్యూస్ కవరేజ్‌కు ఫోటోలు తీస్తున్న కోడుమూరు విశాలాంధ్ర విలేకరిపై దాడి చేసి గాయపరచడం చాలా దుర్మార్గమన్నారు. విలేకరిపై దాడిని వారు తీవ్రంగా ఖండించారు. వైసిపి పాలనలో జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. కోడుమూరులో విలేకరిపై జరిగిన దాడులు స్వేచ్ఛ స్వతంత్రానికి పత్రికా స్వేచ్ఛను హరించేలా ఉన్నాయన్నారు. విలేకర్లపై దాడులు చేయడం వల్ల వాస్తవాలను,వార్తల్ని అపలేరన్నారు. జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడి దాడులకు దిగితే ఏ మాత్రం సహించేది లేదని వారు హెచ్చరించారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఇలాంటి దాడుల సంస్కృతికి అడ్డుకట్ట వేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలు బానిసలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని నిజాలు బయటికి వెల్లడించే అవకాశం ఉండదన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను యావత్ ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అహర్నిషలు సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న జర్నలిస్టులకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె ఉపాధ్యక్షులు శేఖర్,సహాయ కార్యదర్శి భార్గవ్,కోశాధికారి విజయ్‌తో పాటు హరిచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**దేవనకొండ,మార్చి 4,ప్రభాతవార్త :** పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు శ్రద్ద చూపాలని జిల్లా ఏపిసి వేణుగోపాల్ అన్నారు. శనివారం సా్ధనిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెజిబివి విద్యార్థినీలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు పదోతరగతి పరీక్షలలో అందరు ఉత్తీర్ణత సాధించేందుకు ప్రేరణ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి భయం వీడి ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. అలాగే బాల కార్మికుల నిర్మూలన,బాల్యవివాహాల నిర్మూలన చట్టం,బాలికల విద్యావిధానం భవిష్యత్తు,30రోజుల ప్రణాళికపై అవగాహన కల్పించామన్నారు. ప్రముఖ మోటివేటర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు టివిలు,సెల్‌ఫోన్‌లు పక్కనపెట్టి ప్రణాళికబద్దంగా చదివితే ప్రతిఒక్కరు ఉత్తీర్ణులు అవుతారన్నారు. కష్టంతో కాకుండ ఇష్టపడి చదివితే ప్రతిఒక్కరు పాస్ అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగస్వామి,హెచ్‌ఎం సుభాషిని,పిడి మద్దిలేటి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

**మద్దికెర,మార్చి 4,ప్రభాతవార్త :** మద్దికెర సమీపంలో ఉన్నటువంటి కసాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి నిత్యాన్నదానానికి శనివారం ఓం శాంతి ప్రసాద్ రూ.50,116లు విరాళం ఇవ్వడం జరిగింది. 28వ రోజు నిత్య అన్నదానంలో భాగంగా కసాపురం రూరల్ ఎస్ఐ గోపాలుడు ముఖ్యఅతిథిగా పాల్గొని నిత్యాన్నదానం సేవకు రూ.50,116లు ఇచ్చిన ఓం శాంతి ప్రసాద్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ నిజంగా అందరు ఇలాంటి మంచి ఆలోచనలతో ఆలోచిస్తే ప్రతిపేదవాని ఆకలి తీర్చవచ్చన్నారు. ఆ దేవదేవుని శ్రీమన్నారాయణ ఆలయం నిర్మాణం చేస్తూ కోట్లు విలువైన స్థలంలో కోట్లతో నిర్మిస్తున్న ఈ నూతన రాతి దేవాలయంలో 70శాతంలోనే నిత్యాన్నదానం జరగడం చాలా గొప్ప సంకల్పమన్నారు. పరుశురాముడు గొప్ప మనసుకు మనస్పూర్తిగా అభినందిస్తూ ఈ ఆలయం ఎన్నో విశిష్టలతో కూడిన ఒక ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. అనంతరం ఓం శాంతి ప్రసాద్ మాట్లాడుతూ మా తండ్రి కృష్ణమూర్తి డీజిల్ షెడ్ పనిచేస్తూ నవంబరు నెల 29న కీ.శే అయినందున వారికి వారి జ్ఞాపకార్థం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ శాశ్వత నిత్య అన్నదాన సేవ రూ.50,116లు ఇవ్వడం జరిగింది. ఇంతటి భాగ్యాన్ని మాకు కలగజేసినందుకు ఆలయ నిత్య అన్నదాన వ్యవస్థాపకులైన తలారి పరశురాముడుని ఎప్పుడు మర్చిపోలేమన్నారు. అందరు ఈ నిత్య అన్నదాన సేవను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ ఓం శాంతి ప్రసాద్ కుటుంబ సభ్యులు తల్లి గీతాలక్ష్మీ మరియు కూతుర్లు,కుమారులు శాశ్వత నిత్య అన్నదానముకు రూ.50,116లు విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం శాలువాతో సత్కరించి శ్రీ లక్ష్మీ నారాయణస్వామి చిత్రపటం అందచేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి,సత్య,శకుంతల, గంగవాణి, సరోజ, ధ్యానరాము,ఆటో రాము,రవి,నాగప్ప,హనుమప్ప,అన్నదాన సేవకులు పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

**తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త :**

వైసిపి తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలని వైసిపి నాయకులు తుగ్గలి మోహన్‌రెడ్డి,మండల కన్వీనర్ జిట్టా నాగేష్ యాదవ్,సచివాలయ మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతు, జడ్‌పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సోమశేకర్‌రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ జొన్నగిరి రఘులు కోరారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి, పగిడిరాయి, రామలింగయ్య పల్లె,పెండేకల్ ఆర్‌ఎస్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు కరపత్రాలను పంచి వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ నిరుద్యోగులకు సచివాలయాల్లో ఉద్యోగాలు కల్పించారన్నారు. కావున ఈ నెల 13న జరగబోయే పట్టభద్రుల ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి,నాగభూషణ్‌రెడ్డి,రామకొండ చంద్రశేఖర్‌రెడ్డి,సుధాకర్ రెడ్డి, రామలింగయ్య పల్లి నాగేశ్వర్‌రెడ్డి,గిరిగెట్ల విష్ణువర్థన్ రెడ్డి,రాంపల్లి సర్పంచ్ మహేంద్ర, పగిడిరాయి సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలకు బుద్ధి చెబుదాం..!

**- ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు**

**ఆలూరు,మార్చి 4,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజలు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులను అణచివేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుదామని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు అన్నారు. శనివారం ఆలూరుకు వచ్చిన అభ్యర్థి పోతుల నాగరాజుకు ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి చెక్‌పోస్టు నుండి జూనియర్ కళాశాల ఆడిటోరియం వరకు ర్యాలీగా వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు ఓటు వేసి ఈ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండ విద్యావందుల తరుపున విద్యావ్యవస్థపైన,రైతులు, కార్మికులు,కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలను నిస్వార్థంగా శాసనసభకు తీసుకెళ్లగలిగే ఉద్యమ నేపథ్యం కలిగిన పిడిఎఫ్,198ప్రజా సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజు అయిన తనకు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌గౌడ్,వ్యాయామ విద్యాపోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేంద్రగౌడ్,యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు కాశీం, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి, రైతుసంఘం నాయకులు భూపేష్,ఏఐటియుసి నాయకులు రామాంజనేయులు, సిఐటియు మండల నాయకులు షాకీర్, డివైఎఫ్ఐ,ఏఐవైఎఫ్ నాయకులు మునిస్వామి,మైనా,గోవర్థన్ తదితరులున్నారు.

## పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందించండి

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద,మార్చి 4,ప్రభాతవార్త :** పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,ఉపసర్పంచ్ మీనాక్షమ్మ భర్త దొడ్డబసప్పలు అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు,తాగునీటి పైప్‌లైన్ లీకేజీ పనులు,వీధి దీపాల సమస్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ఈ నెలలో గ్రామ పంచాయతీకి సంబంధించి ఆదాయ వనరులైన వారపు సంతమార్కెట్, బస్టాండ్,కమేలా, హోటళ్లు, సుజల స్రవంతిలకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తామన్నారు. అలాగే డ్రైనేజీ,తాగునీరు,విద్యుత్ తదితర సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,వార్డు సభ్యులు అబ్దుల్ రెహమాన్,చిన్న మల్లయ్య,హమీద్,వాటర్‌మెన్‌లు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ నాగరికత ఎంతో విశిష్టమైనది
### - వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు



**కర్నూలు రూరల్,మార్చి 4,ప్రభాతవార్త :** భారతదేశ నాగరికత ఎంతో విశిష్టమైనదని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని కిసాన్ ఘాట్ సమీపాన ఉన్న జిల్లా మ్యూజియంను బేతం కృష్ణుడు సందర్శించారు. పురాతనవస్తు శాఖ ఆధీనంలో ఉన్న జిల్లా మ్యూజియం టెక్నికల్ అసిస్టెంట్ మహేంద్రనాయుడు మ్యూజియంలోని అనేక పురాతనమైన శిలా శాసనాలు ఏఏ ప్రాంతాల్లో ఉన్నాయి,ఏ ప్రాంతాల్లో గుహలు ఉన్నవి,అలాగే ప్రాచీనమైన ఖనిజాలు లోహాలు ఏయే ప్రాంతాల నుండి లభ్యమయ్యేవి,ఎక్కడెక్కడ పురాతన ఆలయాలు శిల్ప,సంపదలు ఉన్నాయని ఏ శతాబ్దంలో మానవులు ఏ పనిముట్లను ఉపయోగించుకున్నారో క్షుణ్ణంగా వివరించారు. ప్రాచీన వస్తువుల గురించి ఆదిమానవుల కాలం ఉపయోగించిన వస్తువుల గురించి చివరిగా ఆంగ్లేయులు వాడిన ఆయుధాల వరకు వివరించారు. ఈ సందర్భంగా బేతం కృష్ణుడు మాట్లాడుతూ పురావస్తు మ్యూజియంని హైస్కూల్ విద్యార్థుల నుండి ఇప్పటి యువత తప్పక సందర్శించాలన్నారు. మన దేశంలో ఎన్నో ఆయుధాలు రకరకాల లోహాలతో తయారు చేయబడినవన్నారు. ఎంతో మేధ సంపత్తిని సంపాదించుకుని మన దేశ అభివృద్ధికి యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్,రామచంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆస్పరి,మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిరుమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త బాలమద్ది(26) రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. వారి కుటుంబానికి మట్టి ఖర్చుల కోసం ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప,జనసేన నాయకులు కలిసి రూ.15వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు అరవిందు, రంజిత్ కుమార్‌లు మాట్లాడుతూ శుక్రవారం అరెకల్ గ్రామంలో జెల్లి నాగన్న తాత ఉరుసుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఆదోని-ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిరుమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన బాలమద్ది చికిత్స పొందుతూ మృతి చెందడంతో వారి కుటుంబానికి మట్టి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేశామన్నారు. బాలమద్ది జనసైనికుడిగా పనిచేసి మా మధ్యలో లేకపోవడం చాలా భాదాకరమన్నారు. జనసేన పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బడేసాబ్,వినోద్,వీరేష్,మనోజ్ తదితరులున్నారు.

## త్రాగు నీటి సమస్య పరిష్కారిస్తాం



**కొత్తపల్లి,మార్చి 4,ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో ఎక్కడ కూడ త్రాగునీటి సమస్య లేకుండ పరిష్కారిస్తామని మండల వైకాపా కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యాక్షులు సింగారం వెంకటరమణ అన్నారు. శనివారం ముసలిమడుగు గ్రామంలో తాగునీటి బావి వద్ద జరుగుతున్న మరమ్మత్తులను వారు పరిశీలించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ముసలిమడుగు గ్రామంలో రూ.5లక్షలతో బావి పూడిక పనులు చేపట్టామని ఇకపై ముందస్తు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యాక్షులు మాబాష,మండల కో-ఆప్సన్ మెంబర్ మహమ్మద్‌గౌస్, మండల సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, వైకాపా నాయకులు రహ్మతుల్లా, గౌరు జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంటలను అర్పేయంత్రాలు
## పంపిణీ చేసిన ఎంఈఓ సుభాన్

**పగిడ్యాల, మార్చి 4,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పరిధిలోని ప్రాథమిక పాఠశాలకు ఒకొ క్కటి, ప్రాథమికోన్నత పాఠశాలకు, జెడ్పీపాఠశాలలకు రెండు చొప్పున 10పాఠశాలలకు 17మంటలు అర్పేయంత్రాలను మండల విద్యాశాఖాధికారి సుభాన్ శనివారం పంపిణీ చేశారు. మన బడి నాడు నేడు మొదటి దశ పూర్తిఅయిన పాఠశాలలు ఎంపిపిఎస్ పాఠశాల పగిడ్యాల -1, ముచ్చుమర్రి ఎంపిపిఎస్ పాఠశాల -1, ఎంపిపిఎస్ పాఠశాల పడమర నెహ్రూనగర్ -1, ఎంపియుపి లక్ష్మాపురం 2,అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల లక్ష్మాపురం2, జెడ్పీపాఠశాల నెహ్రూనగర్ 2, జెడ్పీపాఠశాల ప్రాతకోట2, కేజిబివి పగిడ్యాల 2, మొత్తం 17 మంటలను అర్పేయంత్రాలను పంపిణీ చేసినట్లు మండల విధ్యాశాఖాధికారి సుభాన్ తెలిపారు.

## రోగులకు అండగా...
## నేరుగా ఇంటి వద్దకే ఆరోగ్య సేవలు



**గడివేముల, మార్చి04, ప్రభాతవార్త ;** మండలంలోని పెసరవాయి గ్రామంలో శనివారంనాడు ఫ్యామిలీ ఫిజీషియనన కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా మండల వైద్యురాలు డాక్టర్ జాబిన్ రోగులకు వైద్య సేవలు అందించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో మంచానికే పరిమితమైన రోగులకు వైద్యసేవలు అందించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని ప్రజలకు సూచించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులతో ముచ్చటించి పలు రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం, పాలు, గుడ్లు తదితర బలవర్ధకమైన ఆహారాన్ని నాణ్యతతో అందించాలని అంగనన్‌వాడీ సిబ్బందికి సూచించారు. పౌష్టికాహారం భుజించడం ద్వారా రక్తహీనత లోపాలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యురాలు డాక్టర్‌జాబిన్, పీహెచ్ఎన్ సర్వేశ్వరమ్మ, హెచ్ఎస్ శోభారాణి, ఎంపీహెచ్‌ప రవీంద్రనాయక్, ఏఎన్ఎం నిర్మల, దేవకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం

**కౌతాళం, మార్చి04, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ అభ్యర్థిని గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పపరు. ఈ ప్రచారంలో రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ నాయకులు మల్లయ్య, ఈరన్న, నాగరాజు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం



**కౌతాళం, మార్చి04, ప్రభాతవార్త ;** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రమైన కౌతాళంలో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ,ప్రపయివేట్ పాఠశాలల్లో వివిధ కార్యాలయాలు, గ్రామాల్లోని పట్టభద్రులుగా ఉన్న వారి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తమ అభ్యర్థి రవీందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈయన వెంట వైసీపీ జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు ఆత్రితనయగౌడ్, ఉరుకుంద ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజుగౌడ్, మండల నాయకులు ప్రహ్లాద ఆచారి, ఎంపీపీ అమ్రేష్, మండల వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌సాబ్, నాయకులు ఏకంరెడ్డి, సుబ్బరాజు, రాఘవేంద్రారెడ్డి, కౌతాళం మాజీ సర్పంచ్ అవతారం, వెంకటరామిరెడ్డి, భీమేష్, వడ్డే రాము, గోపాల్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఈ తాండ్రపాడులో పట్టభద్రులతో సమావేశం

**కర్నూలు రూరల్,మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఈ తాండ్రపాడు గ్రామంలో బిజెపి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ ఎమ్మెల్సీ పట్టభద్రుల(50మందితో గెట్‌టుగెదర్)తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకి నమూనా బ్యాలెట్ పత్రంలో క్రమసంఖ్య 2లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సద్దల మధుకిషోర్,ఉపాధ్యక్షులు అనంత్,గూడూరు రూరల్ మండల అధ్యక్షుడు రాజశేఖర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసేవకుడు చిప్పగిరి జడ్‌పిటిసి



**ఆస్పరి, మార్చి 4,ప్రభాతవార్త :** చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రజా సేవకుడిగా ఎదుగుతున్నాడని ఆస్పరి యూత్ మండల నాయకులు మసాల ప్రకాష్,బిణిగేరి సర్పంచ్ వెంకటేష్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి 53వ జన్మదిన వేడుకలు ఆస్పరి యూత్ ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ దేవాలయాలు,పెళ్లిళ్లకు విరాళాలు అందచేస్తూ ప్రజాసేవే తనకు లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను విరుపాక్షి మరెన్నో జరుపుకోవాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల యూత్ సందీప్,వీరేష్,వెంకటేష్,మహేంద్ర, మధు,కృష్ణమూర్తి,వెంకటేష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళశాలలో
## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

**నందికొట్కూరు,మార్చి 4,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.సునీత మాట్లాడుతు వన్యప్రాణులను, అడవులను సంరక్షించుకోవాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. జంతశాస్త్ర విభాగ అధ్యాపకులు రామక్రిష్ణయ్య మాట్లాడుతు వన్యప్రాణుల సంరక్షణా కేంద్రాలు వన్యప్రాణి సంరక్షణ నిధి అంతరించి పోతున్న జీవజాతుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గెలిపించుకుందాం..

**పత్తికొండ,మార్చి 4,ప్రభాతవార్త :** ఉద్యోగ,ఉపాధ్యాయ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించే ఉద్యమకారులను గెలిపించుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో పట్టభద్రులు,ఉపాధ్యాయులను కలుసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన ఉద్యమకారులు కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులను గెలిపించుకుని శాసనమండలికి పంపుతామని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్,సిపిఐ నాయకులు ఎంకె సుంకన్నలు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని
## అఖండ మెజార్టీతో గెలిపించాలి

**హొళగుంద,మార్చి 4,ప్రభాతవార్త :** భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ కోరారు. శనివారం తెదేపా ఇంచార్జ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెద్దగోనెహాలులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ బి నరసప్ప,మల్లికార్జున,వెంకటేష్,సిద్దప్ప తదితరులు పాల్గొనా న్నరు.

## నేడు మెగా ఉచిత కంటి వైద్యశిబిరం

**హొళగుంద,మార్చి 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని సినిమా రోడ్డులో ఉన్న నేత్ర ఆప్టికల్స్ లో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆద్వర్యంలో నేత్ర ఆప్టికల్స్ వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నేత్ర ఆప్టికల్స్ నాగరాజు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నాం 2గంటల వరకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. కంటి సమస్యతో భాదపడే వారు ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేసుకోవాలన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైతే ఆరోగ్య సేవా కార్య క్రమం ద్వార ఉచితంగా పిల్లలు,పెద్దలు,వృద్దులకు కంటికి సంబంధించిన వైద్య నిపుణులతో ఆపరేషన్ చేస్తారని తెలిపారు. శిబిరంలో ఆపరేషన్లు అవసరమైన వారికి కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి హొళగుందకు చేరుస్తామన్నారు. కంటినిపుణుల సలహాలతో కంటికి లెన్స్ కూడా అమర్చబడతాయన్నారు. ఆపరేషన్ కొరకు వెళ్లిన వారికి కడపలో భోజనం ఇతర వసతి ఉచితంగా కల్పిస్తామన్నారు. కంటి ఆపరేషన్ చేయించుకుని వచ్చిన వారు కచ్చితంగా వైద్య నిపుణులు ఇచ్చిన తేదీ నాడు మరలా వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కంటి వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్,ఆరోగ్యశ్రీ కార్డు తమ వెంట తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

## మైపర్ ఫార్మసీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలయందు ఈనెల 10న శుక్రవారం మైపర్ క్యాంపస్ నందు మేగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈజాబ్ మేళాలో వీర్కోబైటెక్ కంపెనీ వారు వివిధ ఉద్యోగాల కొరకు ఈమెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఎమ్మెస్సీ బిఎస్సీ బిఫార్మసీ బయోటెక్ మరియు డిప్లొమో పూర్తి అయిన 2020-22 మధ్య పూర్తిచేసిన వారు అర్హులు. మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టరు ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం పొందాలన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి



**బనగానపల్లె,మార్చి4,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల కీలకనేత టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్ టీడీపీని వీడి వైసీపీలో చేరారు.శనివారం సాయంత్రం బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.ఆయన,ఆయన సోదరుడు అత్తార్ అఖిల్‌తోపాటు 40కుటుంబాలు వైసీపీలో చేరారు.ఎమ్మెల్యే వారందరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన జనామోదం పొందింది అనడానికి వైసీపీలోకి వస్తున్న వలసలే నిదర్శనమన్నారు.అనంతరం అత్తార్ జాహీద్ హుస్సేన్ మాట్లాడుతూ టీడీపీ మాజీ ఎమ్మెల్యేకు ముఖ్య అనుచరుడిగా ఉన్న నేను ఇక క్కడ జరిగిన అవమానకరమైన సంఘటన,అనుమానం వల్ల పార్టీని వీడాల్సి వచ్చిందని అక్కడ పార్టీ కోసం పనిచేసే వారిని నమ్మక అనుమానిస్తున్నారన్నారు.అందువల్లనే పార్టీని వీడినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి టీడీపీలో చేరినప్పటి నుండి వారి బంధువులు కూడా ఆయన వెంటలేని సమయంలో కూడా తాను ఆయన వెంట నడిచానని,తన పై కేసులు బనాయించినా,సమస్యలు వచ్చినా పార్టీని వీడకుండా బీసీ వెంట నడిచానని కాని దీనిని గుర్తించని వారు తనను అవమానించి,అనుమానించడం బాధాకరమని నమ్మకంలేని చోట తాను ఉండలేకనే పార్టీని వీడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నాయకత్వంలో బనగానపల్లెలో మళ్లీ వైసీపీ జెండా ఎగురవేసేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.యువ నాయకుడు కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేతలు అత్తార్ జాహీద్ హుస్సేన్‌ను టీడీపీ వారు అనుమానించి,అవమానించిడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.అత్తార్ జాహీద్ హుస్సేన్‌ను వైకాపా నేతలు పక్కన కూర్చోబెట్టుకుంటారా,కారులో కూర్చోబెట్టుకుంటారా అని టీడీపీ నాయకులు ఎన్ని మాటలు అన్నా ఆయనను మా గుండెల్లో పెట్టుకుంటామని ఆయన తెలిపారు.అలాగే అత్తార్ జాహీద్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పించి పార్టీలో తగిన గౌరవం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.అలాగే ఆయనకు ఏ సమస్య వచ్చిన తాము అండగా ఉంటామని ఆయన తెలిపారు.తన తండ్రి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ కార్యకర్తలు,ప్రజల కోసం ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైకాపా జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,వైకాపా నాయకులు అబ్దుల్ ఖైర్,అబ్దుల్ ఫైజ్,బండి బ్రహ్మానందరెడ్డి,జిల్లెల్ల శంకర్‌రెడ్డి,బొబ్బల రాజశేఖర్‌రెడ్డి,సూరా కిషోర్,మాజీ ఎంపిటీసి ఈసారి ఎల్లయ్య,డాక్టర్ మహమ్మద్ హుసే న్,సైకిల్ షాపు మహబూబ్‌వలి,6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్,పత్తి రాముడు,నీలి శ్రీనివాసులు,దుర్గా,సుదర్శన్‌రెడ్డి,శివ,అంబటి రవికుమార్‌రెడ్డి, రమణ,కె.వి.సుబ్బారెడ్డి,అధిక సంఖ్యలో వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించుకుందాం



ఫోటో నం. 04 గడివేముల 01. ప్రచారంలో పాల్గొన్న నాయకులు

**గడివేముల, మార్చి04, ప్రభాతవార్త ;** ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వరరాజు, రాష్ట్ర రైతుసంఘం విభాగం ప్రధాన కార్యదర్శి శివసాంబిరెడ్డి అన్నారు. గడిఏవముల మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును వినియోగించుకోవాలని, టీడీపీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి, పశ్మిచ రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే ముందు రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలనను ఒకసారి గమనించాలని సూచించారు. రాష్ట్ర సీఎం పాదయాత్రలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఉపాధ్యాయులను నేడు నడిరోడ్డుపై నిలబడే పరిస్థితి, విద్యను బోధించే గురువును బాత్రూమ్ కడిగించే పరిస్థితికి తీసుకొచ్చాడని వాపోయారు. ఉపాధ్యాయ పట్టభద్రులు ఒక్కసారి ఆలోచించి తమ మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ అభ్యర్థికి వేసి భారీ మెజార్టీఓ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వరరాజు, రాష్ట్ర రైతువిభాగం ప్రధాన కారయదర్శి శివసాంబిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస ఏ ఫరూక్, సీనియర్ నాయకుడు సీతారామిరెడ్డి, నియోజకవర్గ ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ బి.వి.ఎన్.రాజు, ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబునాయక్, శ్రీకాంత్, శేఖర్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి ; జడ్జి



**ఆదోనిలీగల్, మార్చి04, ప్రభాతవార్త ;** మహిళలు హక్కుల గురించి, చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని రెండవ అదనపు జూనియర్ న్యాయమూర్తి వి.వి.ఎస్.లక్ష్మి సూచించారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రెండో అదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు మండలంలోని జి.హొసల్లి గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు అణిచివేత, హింసకు, అవమానానికి గురైనా వెంటనే చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. ఎవరైనా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించినా వెంటనే వారిపై కేసులు నమోదవుతాయని చెప్పారు. మహిళలు ధైర్యంగా జీవించాలని, ఎవరికీ భయ పడరాదన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది సావిత్రి, ప్యానెల్ అడ్వకేట్ ఈరన్న, నవీన్‌రెడ్డి, పెద్దతుంబళం ఎస్ఐ పాల్గొన్నారు.

## జిఎల్ఎస్అర్‌ట్యాంకును
## పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి

**పగిడ్యాల, మార్చి 4,ప్రభాతవార్త :** స్థానిక ఎస్సీకాలనీలోని జిఎల్ఎస్అర్ ట్యాంకు వద్ద పరిశుభ్రతకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరిశుభ్రతకార్యక్రమచేపట్టడంతోపాటు పైపులైన్‌లీకేసివుంటడంతో నీరు వృధాకాకుండా శనివారం మరమ్మత్తుపనులను పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి పరిశీలించారు. ప్రతిరోజు ఒక్కొక్క ట్యా ంకును పరిశుభ్రంచేయించడంతోపాటు నీరు వృద్ధాకాకుండా చర్యలు తీసుకుంటామనీ అందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఏదైనా సమస్యవుంటేతమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ట్యాంకుల వద్ద నీరు వృధాగాపోకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపైనా ఎంతైనావుందనీ పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.సందే
## మాధవరావును గెలిపించండి
### - జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి హరిప్రసాద్

**చిప్పగిరి,మార్చి 4,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా సందే మాధవరావును గెలిపించాలని జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి హరిప్రసాద్ ఉపాధ్యాయులను కోరారు. శనివారం చిప్పగిరిలో ఉన్నత పాఠశాల,కళాశాలలో ఉపాధ్యాయులు,అధ్యాపకులను కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా సందే మాధవరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా సందే మాధవరావు 11సం॥ల సర్వీసును ముందుగా స్వచ్చంధ పదవీ విరమణ చేసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఎన్నికల బరిలో నిలిచారని పేర్కొన్నారు. సందే మాధవరావును ప్రతిఒక్క ఉపాధ్యాయుడు గెలిపించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల
## విజయం కోసం విస్తృత ప్రచారం

**దేవనకొండ,మార్చి 4,ప్రభాతవార్త :** ఉద్యోగ,ఉపాధ్యాయ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే ఉద్యమకారులను గెలిపించుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,వ్యకాస జిల్లా అధ్యక్షుడు బి వీరశేఖర్‌లు పిలుపునిచ్చారు. శనివారం దేవనకొండలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలలో పట్టభద్రులను,ఉపాధ్యాయులను కలుసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులను గెలిపించుకుని శాసనమండలికి పంపుదామని ఓటర్లను అభ్యర్థించారు. కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం నర్సారావు,పట్టణ కార్యదర్శి నెట్టేకల్,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,ప్రజాసంఘాల నాయకులు రవికుమార్,అశోక్,యూసుఫ్,సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీలను
## వైకాపా ప్రభుత్వం అగౌరవపరుస్తుంది




**నంద్యాల టెక్కె, మార్చి 4, ప్రభాతవార్త:** రాజ్యాంగం కల్పించిన ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థులను వైకాపా ప్రభుత్వం బెదిరిస్తు అగౌరవపరుస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ నాగేశ్వర్‌రావు అరోపిచారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులుగా పోటీచేస్తున్నవారిని గెలిపించి వైకాపా ప్రభుతా ్వనికి గుణపాఠం చెప్పాలన్నారు. ఉపాధ్యాయ, ఉభయ పట్టభద్రుల ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అధికార, ఆర్థికబలంతో గెలవాలని చుస్తుందని దీన్ని విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, మేధావులు వ్యతిరేకించి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజ్యాంగ బద్దంగా కల్పించిన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను తమకు అనుకూలంగా వుండే వారికి కేటాయించడం శోచనీయం అన్నారు. యూనివర్శిటి వైస్‌ఛాన్స్‌లర్ పాలకపక్ష అభ్యర్థులతో వైకాపా ఎంపీలతో సమావేశం నిర్వహించి ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు గైర్హాజరు

## - పంచాయతీలకు నిధులు లేకపోవడంతో సర్పంచ్‌ల నిరాసక్తత

**పత్తికొండ,మార్చి4,ప్రభాతవార్త:** పత్తికొండ మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామాల సర్పంచ్‌లు గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎంపిపి నారాయణదాస్ అధ్యక్షత వహించారు. అయితే ఎంపిటిసిలు, మండలస్థాయి అధికారులు తప్ప ఎవరు పాల్గొనలేదు. ఆయా గ్రామాల పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించలేక సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనడంలేదని ఒకవేళ సమావేశానికి వెళితే సమస్యలను తెలిపినా నిధులు లేక ఎక్కడా కూడా సమస్యలు పరిష్కారం కావడంలేదని దీంతో సమావేశానికి వెళ్లినా వెళ్లకపోయిన ఒక్కటేనన్న భావనతో సమావేశానికి వెళ్లలేదన్న విషయం స్పష్టమవుతుంది. అయితే హౌసింగ్, విద్యుత్, పంచాయతీరాజ్ అధికారులు పత్రికల్లో సమస్యలు ప్రచురిస్తే సమస్యలను పరిష్కరించడంలేదని ఎంపిపి అధికారుల తీరు పై మండిపడ్డాడు. మీ చేతకాకపోతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళతామని ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే అధికారులు ఉన్నారని విద్యుత్ అధికారి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేనే స్వయంగా చెప్పిన మద్దిగేరి విద్యుత్ సమస్యలను పరిష్కరించలేకపోయిన విద్యుత్ అధికారి ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులే వారి దృష్టికి తీసుకువెలుతున్న పరిష్కరించలేకపోతే ఈ అధికారులు ఎవరి సమస్యలను పరిష్కరిస్తారని ఆయన అధికారుల తీరు పై మండిపడ్డారు. స్థానిక ఎంఈవో, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కూడా మండిగిరి విద్యుత్ సమస్య తీర్చాలని సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. పత్తికొండ పట్టణంలో బీసీ బాలికల హాస్టల్ ఏర్పాటుచేసిన ఒకటే భవనంలోనే రెండు హాస్టళ్లను ఏర్పాటు చేయడం అసాధ్యమని పర్యవేక్షించే అధికారులు కూడా విఫలం చెందారన్నారు. స్తానిక ప్రజాప్రతినిధి బీసీ బాలికల హాస్టల్‌ను ఏర్పాటుచేస్తే ఒకటే భవనంలోనే రెండు హాస్టళ్లను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు అసౌకర్యంగా ఉందన్నారు. బీసీ బాలికల



హాస్టల్ సమస్యల పై నోరుమెదపని అధికారులు, ఒకే భవనంలో బీసీ బాలికల హాస్టల్, కళాశాల వసతి గృహం ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా బీసీ బాలికల హాస్టల్ ను తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పత్తికొండ నియోజకవర్గ బీసీ బాలికల హాస్టల్ కోసం ఎంతో మంది ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పోరాటాలు చేశారన్నారు. హాస్టల్‌ను పట్టించుకోవడం పర్యవేక్షణ అధికారి ఘోరంగా విఫలం చెందారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థినిలకు ఒకభవనంలనే సౌకర్యాలు కల్పించాలంటే ఎంతో కష్టపడాల్సిన అవసరం ఉంటుందన్నారు. హాస్టల్ సమస్యల పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కొంత మంది అధికారులు సర్వసభ్య సమావేశానికి రాకుండా జూనియర్, సీనియర్ అసిస్టెంట్లను పంపిస్తున్నారని వీరి వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయా అని ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో అధికారులు సభలో చర్చించిన సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయన్నారు. సమావేశంలో పాల్గొని శాఖల అధికారుల పై జిల్లా అధికారులు దృష్టిపెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు రంగమ్మ, బలరాముడు, ఎంపిటిసిలు నీలకంఠ, నెట్టెకల్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు పోలీసులతో గృహ యజమానులు సహకరించండి - సిఐ



**కోవెలకుంట్ల ,మార్చి 4,ప్రభాతవార్త :** సీతాకాలము ముగిసి వేసవి కాలం అరంభము అయిందని ఈ కాలంలో చోరీలు అదికముగా జరుగుతుంటాయని వాటి నివారణము గృహ యజమానులు పోలీసులకు సహకరించాలని సిఐ నారాయణరెడ్డి కోరారు. శనివారము అయన సర్కిల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వేసవి అరంభము అయిందలంటే దొంగతనాలు ఎక్కువగా జరుగడానికి అవకాశాలు ఉంటాయని చెప్పారు. అందులో బాగంగా ఇటీవల కాలంలో కోవెలకుంట్ల సర్కిల్ పరిదిలోని సంజామల, కానాల, అళ్లగడ్డమసర్కిల పరదిలోని గుండుపాపల గ్రామాల్లో మరికొన్ని చోట్ల చోరీలు జరిగాయని చెప్పాసరు. ముఖ్యంగా ఈ దొంగతనాలు జరుగడానికి ఇంటి యజమానులే చాలా వరకకు కారణము అవుతున్నారని చెప్పారు. వేసవి శుభకార్యాలయాలు అదికముగా జరుగుతుంటాయని వాటి కోసం బందువుల ఇళ్లకు వెళ్లడము పరిపాటి అయితే వెళ్లె సమయంలో ఒక్క ఫోన్‌కాల్ పోలీసులకు చేస్తే అ వీదిలో అలర్టుగా ఉంటారని చెప్పారు. కాని చెయ్యరు. అలా చేయ్యక పోవడముతో దొంగతానలు ఇటీవల చాలా సులువుగా చేస్తున్నారని చెప్పారు. ఇంటి తులుపులు పగులగొట్టకుండనే చోరీఉ చేస్తున్నారని చెప్పారు. పగలు తులుపులు వేసిన ఇల్లలోనే చోరీ చేస్తున్నారని చెప్పారు. పండుగలకు, పబ్బాలకు, పొలాలకు వెళ్లిన వారి ఇళ్లనే దొంగులు టార్గెట్ చేస్తున్నారని చెప్పారు. తులపుల వేసిన ఇల్లనే ఎంచకుని చోరీ చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా గృహ యజమానులు ఇంటిక తాళం వేసి ఇంటి కిటికీల్లో, పూలకుండిలో, అటువపైనో లేదా బయటి తలుపుపైనో లేదా ఇంటి బాత్‌రూంలోనే ,లేక సబ్బుపెట్టేలో పోట్టి వెల్లుతున్నారని చెప్పారు. వీటిని గమనించిన దొంగులు వాటిని తీసి దర్జాగా వారి పనులు ముగించుకుని తిరిగి ఇంటికి తాళం వేసి వెళ్లుతున్నారని చెప్పారు. అలాగే ఇంట్లో ఉన్న బీరుతాళాలను వెంట తీసుకుని వెల్లకుండా చీరల్లో బీరువాపైన, లేదా భీరువాకు తాలం వేయకుడం అలాఈగే వదలి పోతున్నారని చెప్పారు. ఇవే దొంగులకు వరాల మూటగా మారుతున్నాయని చెప్పారు. వారు తమపనులు ముగించుకుని దర్జాగా తాళం వేసి మరీ బయటకు వెళ్లుతున్నారని చెప్పారు. పోలీసుల సూచనలుదయచేసి ఎవరు ఇంటిక తాళం వేసి వాటిన ఇంటి బయట ఉంచడము, గానిఅలాగే ఇంటిలోపల బీరువా పక్కన ఉంచడము చేయరాదని చెప్పారు. ప్రతి ఒక్కరు వారివద్ద ఉన్న విలువైన వస్తువులను బంగారు నగలను ఎటువంటి పరిస్థితిల్లో ఇల్లలో ఉంచుకోరాదని చెప్పారు. వాటిని బ్యాంకుల లాకరుల్లో భద్రపరుచుకోవాలన్నారు. బీరువాకు తాలం వేసిప తరువాత చెవులు బీరువా పైన గాని బీరువాలోని బట్టలకిందగాని ప్రక్కన గోడకు గాని తగించరాదని చెప్పారు. బయటకు వెళ్లనప్పుడు అనుమానస్పదముగా తిరిగే వారిని ప్రష్నించి వారి వివరాలను అడిగండి వారు స్పందించక పోతే వెంటనే పోలీసులకు సమాచారముఇవ్వాలన్నారు. ఇలా చేసి పోలీసులకు సహకిరిస్తే మీరు ఇళ్లు గుల్లకాకుండా భద్రంగా ఉంటాయని చెప్పారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నమాధవ స్వామి రథోత్సవం

**దేవనకొండ,మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్న మాధవ స్వామి రథోత్సవం భక్త జనసంద్రోహంతో అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం రథోత్సవాన్ని తిలకించడానికి గ్రామస్తులు, భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై రథోత్సవాన్ని తిలకిచారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో బంధుమిత్రులతో పండుగ సందడి నెలకొంది.

# పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు



**హొళగుంద,మార్చి 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో పశ్చిమ రాయలసీమ కడప, కర్నూలు, అనంతపురం నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ హుసేన్‌సాబ్ అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలం మొత్తం మీద 527ఓటర్లు ఉన్నారని వీరిలో పురుషులు 455, మహిళలు 72మంది ఉన్నారన్నారు. అందులో ఉపాధ్యాయులు 5మంది కాగా నలుగురు పురుషులు, ఒకరు మహిళ ఉన్నారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరుగుతాయని అందులో భాగంగా మరుగుదొడ్లు, మూత్రశాల, తాగునీరు, విద్యుత్, ర్యాప్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా ఉచ్చీరప్ప తాత రథోత్సవం

**ఆలూరు రూరల్,మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీ ఉచ్చీరప్ప తాత రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం అశేష భక్త జనం మద్య రథోత్సవాన్ని లాగారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో గ్రామస్తులు, యువత రంగులాట ఆడడం జరిగింది. ఈ రథోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# పొట్టేళ్ళ విక్రయాలు నూనెపల్లె మార్కెట్‌యార్డులోనే విక్రయించాలి

**నంద్యాల హాస్పటల్, మార్చి 4, ప్రభాతవార్త:** ప్రతిశనివారం నంద్యాల పట్టణంలోని రాణి మహారాణి థియోటర్ సమీపంలో జరిగే పొట్టేళ్ళ సంత ఇక నుండి నూనెపల్లెలోని మార్కెట్‌యార్డులో మాత్రమే నిర్వహించాలని అధికారులు హెచ్చరించారు. ప్రతిశనివారం వైయస్‌నగర్ సమీపంలోని నిర్వహించే పొటెళ్ళ సంతకు నంద్యాల పరిసర గ్రామాల్లో పొట్టేళ్ళ యజమానులు ఇక్కడ పొట్టేళ్ళను విక్రయిస్తుంటారు. ఈసంత ద్వారా ఆప్రాంతంలో దుమ్ముధూళితో కూడిన అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎర్పడుతున్నాయని పొట్టేళ్ళ సంతను మార్కెట్‌యార్డులో మాత్రమే నిర్వహించాలని పొట్టేళ్ల విక్రయదారులకు తెలపగా వారు అధికారులతో వాగ్వావాదానికి దిగారు. ఎన్నోసంవత్సరాలుగా ఈప్రాంతంలో తాము పొట్టేళ్ళను విక్రయిస్తున్నామని ఇప్పుడు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. పొట్టేళ్ళ మందలను రోడ్లపైకి తీసుకొనివెళ్లడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కుందూనది సమీపాన ఉండడం వల్ల జీవాలకు మంచినీటిని తాపడానికి వీలు అవుతుందని మార్కెట్‌యార్డులో ఆ సౌకర్యం లేదని అధికారులకు విన్నవించుకున్నారు. అధికారులు పొట్టేళ్ళ వారంతపు సంతను రాణిమహారాణి థియోటర్ సమీపంలోనే నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని విక్రయదారులు అధికారులను కోరారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**నందికొట్కూరు,మార్చి 4,ప్రభాతవార్త:** మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని కాని చాల మంది మహిళలకు వాటిపై తగినంత అవగాహన లేదని మహిళలు తప్పని సరిగా అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి తిరుమలరావు అన్నారు. శనివారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 4 నుండి 11వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తేనే గృహం ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా మంచి పౌరులుగా తీర్చిదిద్దే సమర్థత తల్లికే ఉందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కిషోర్, పట్టణ సి.ఐ.విజయబాస్కర్, ఐసిడియస్ అధికారిణి కోటేశ్వరీ, మెప్మా అధికారిణి శాంతకుమారి, న్యాయవాదులు వెంకట్రాముడు, వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 10 లోపల ఓటుసహాయం కొరకు ధరఖాస్తు

**నంద్యాల విద్య, మార్చి 4, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గానికి భారత ఎన్నికల సంఘం జారీచేసిన షెడ్యూల్ మేరకు ఈనెల 13వ తేది పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించబడతాయి. కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గానికి చెందిన ఓటర్లు ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 4 గంటల మధ్య సంబంధిత పోలింగ్ కేంద్రంలో వారు ఓటుహక్కును వినియోగించుకోవచ్చు. పోలింగ్ కేంద్రానికి ఓటరు తమ ఓటువేయడానికి సహాయకులుగా ఏవరిని అనుమతించబడరు. ఓటరు అంధుడైనను, నిరక్షరాస్యుడైనను, బలహీనుడైనను ఉండి తాను ఓటువేయడానికి సహాయకుని అవసరంకావాలని కోరుకున్న యెడల అట్టిఓటరు తగిన అధారాలతో తాను ఓటువేయడానికి సహాయకుని కొరకు ఈనెల 10 లోపల రిటర్నింగ్ అధికారికి ధరఖాస్తులుచేసుకోవాలని స్థానిక సంస్థల నియోజకవర్గం జేసి కర్నూలు కార్యాలయం నందు స్వయంగా సమర్పించాలి. దరఖాస్తుఫారం స్థానిక సంస్థ యొక్క కార్యాలయంలో లభిస్తుంది. ఒక ఓటరుకు ఓటువేయానికి సహాయకునిగా నియమించిన వ్యక్తిని మరోక ఓటరుకు సహాయకునిగా నియమించరు. 18 సంవత్సరాలు వయసు పూర్తి అయిన వ్యక్తి ఫోటోతో కూడిన గుర్తింపుకార్డుతో సహాయకునిగా నియమించుకోగలరని స్థానిక సంస్థల రిటర్నింగ్ అధికారి జేసి ఒక ప్రకటనలో తెలిపారు.

# 6న స్పందన కార్యక్రమం రద్దు

**నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రంలో ఈనెల 6వ తేదిన స్పందన కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ శనివారం తెలిపారు. సోమవారం జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దుచేశారు. జిల్లా కేంద్రంలో మినహా మండల, నియోజకవర్గ, డివిజన్‌స్తాయిల్లో యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బాల అకాడమిలో ముందస్తు హోలీ సంబరాలు



**నంద్యాల టెక్కె, మార్చి 4, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలోని పార్కురోడ్డు సమీపంలోని బాల అకాడమి పాఠశాలలో శనివారం ముందస్తు హోలీ సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి రవీంధ్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతటా దీపావళి తరువాత అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ హోలి అన్నారు. సత్యయుగం నుండి ఈ పండుగను జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయన్నారు. హోలి అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైందని అర్థం. హోలిని హోలిగా పూర్ణిమగా కూడ వ్యవహరిస్తారని హిరణ్యశికుడి కుమారుడు ప్రహ్లదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తుండడంతో ఆతని సోదరి హోలిక మంటల్లోపడవేయగా విష్ణుమాయతో ప్రహ్లదుడు ప్రాణాలతో బయటపడగా హోలికా మాత్రం మంటల్లోపడి చనిపోతుందని తెలిపారు. హోలికాదహనమైన రోజులు హోలిపండుగా జరుపుకుంటున్నారని పండుగ విశిష్టితను చిన్నారులకు వివరించారు. అనంతరం హోలి వేడుకలో భాగంగా పసుపు, కుంకుమ, గంధంలను పూసుకొని రంగునీరు చల్లుకొని ఆనందోత్సవాలతో హోలీని జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఇడ్ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్తః** రాయలసీమ విశ్వవిద్యాలయ పరిధిలో జరిగినటువంటి బిఎడ్ మొదటి సెమిస్టర్ ఆగష్టు 2022 పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ ఆనందరావు అదేశాల మేరకు విడుదల చేశారు. ఇందులో 1121 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 498 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈఫలితాల కోసం హెచ్‌టిటిపిఎస్://రాయలసీమ యూనివర్శిటి.ఎసి.ఇన్‌లో చూడాల్సిందిగా తెలిపారు.

# 20 మంది వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు

**మంత్రాలయం,మార్చి 4,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని రెండు గ్రామాలోని 20 మంది వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మంత్రాలయం పట్టణానికి చెందిన 10 మంది, చెట్నహళ్ళి గ్రామానికి చెందిన 10 మంది వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఈ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# మోటర్‌బైకుపై వెళ్తూ కిందపడి మహిళ మృతి

**పగిడ్యాల, మార్చి 4,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన ప్రమీలమ్మ (53) మోటర్‌బైకుమీద వెళ్తూ శనివారం ప్రమావశాస్తు క్రిందపడి మృతి చెందింది. బిల్డింగ్ వచ్చిందనీ చెప్పడంతో కొడుమోటర్‌బైకుపైన వెళ్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎదురు రావడంతోపాటు స్పీడ్‌బ్రెకర్ వుండటంతో ఒక్కసారిగా సడన్‌గా మోటర్‌బైకు బ్రేక్ వేయడంతో కింద పడింది. తీవ్రగాయాలకు గురికావడంతో చికిత్సనిమిత్తం కర్నూలు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు.

# భూమిరెడ్డికి మొదటి ప్రాదాన్యత ఇచ్చి నిరుద్యోగుల సత్తా చాటండి : బిసి



**కోవెలకుంట్ల,మార్చి4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగు దేశం హాయాములో ఏర్పాట్ల చేసిన నిరుద్యోగ బృతిని ఎత్తి నిరుద్యోగుల కడపు కొట్టిన వైసిపి ప్రభుత్వానికి ఓటు చెప్పపెట్టుకావాలని మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియో.క వర్గానికి పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తరుపున శనివారమ సవంజామల మండలంలోఇన బిసి ఎన్నికల ప్రచారము చేపట్టారు. ఈసందర్భముగా సంజామల జూనియర్ కాలేజి, కస్తూరీబా పాఠశాల వివిద గ్రామాల్లో ఉన్న పట్టభద్రులై నిరుద్యోగులగా ఉన్న వారిని బిసి కలిసి భూమిరెడ్డి అదరించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో సాగు తున్న అరాచక పాలన పోవాలంటే భూమిరెడ్డి లాంటి వారు శాసన మండలిలో ఉండాలని చెప్పారు. ముఖ్యంగా మా ప్రభుత్వం నిరుద్యోగులకు బృతి కల్పిస్తే దానిని వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. అలాగే రాష్ట్రంలో ఎన్నో పథకాలను రద్దు చేసిన వారికి తగిన గుణపాఠము చెప్పాలని పిలుపు నిచ్చారు.

# నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి04,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు శ్రీశైలం వాస్తవ్యులు యం.మల్లికార్జునరావు అనుదాత రూ.1,00,000/-ల విరాళమును దేవస్థానం ఈఓ లవన్నకు దాతలు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.



# నగర నడిబొడ్డులో ప్రవహిస్తున్న హంద్రీనది కబ్జాచేసిన అగ్రసేని రియల్‌ఎస్టేట్ సంస్థ



**కల్లూరు, మార్చి 4, ప్రభాతవార్తః** నగర నడిబొడ్డులో ప్రవహిస్తున్న హంద్రీనదిని కబ్జా రాయుళ్లు కబ్జాచేస్తు పోతున్నారని రాయలసీమ యువజన పోరాట సమితి విమర్శించింది. కర్నూలు ఏ క్యాంపు కార్యాలయంలో రాయలసీమ యువజన పోరాట సమితి కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ కర్నూలు నడిబొడ్డున ప్రవహిస్తున్న హంద్రీనది అక్రమణకు గురవుతుంటే నీళ్ల ఎటుపోవాలి అన్నారు. వరదల రూపంలో ప్రజలను ముంచెత్తే పరిస్థితి వస్తుందన్నారు. కల్లూరు మండల పరిధిలోని కల్లూరు గ్రామ రెవిన్యూ సర్వేనం.470బి ఇది హంద్రీనదికి సంబంధించిన సర్వేనంబరు అన్నారు. ఈసర్వేనంబరులో దేవనగర్ సమీపాన విటల్‌నగర్‌లో అగ్రసేని రియల్ ఎస్టేట్ సంస్థ వారు ఇండ్ల నిర్మాణం చేపట్టారన్నారు. అవి ఒక్కొక్కటికి రూ.60 లక్షలకు పైగా విక్రయించారన్నారు. వీరి ప్లాన్ ప్రకారం 91 ఇండ్ల నిర్మాణం చేపట్టగా పక్కన ఉన్న హంద్రీభూమిని అక్రమించి అందులో 16 ఇండ్లు హంద్రీనది భూమిలో చేపట్టి అమ్మకాలు చేశారన్నారు. ఈ అక్రమణలపై ఉన్నతాధికారుల దృష్టికి అనేకసార్లు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**నందవరం, మార్చి 4, ప్రభాతవార్తః** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. శనివారం నియోజకవర్గ కన్వీనర్ మురహరిరెడ్డి అదేశాల మేరకు నందవరం మండలం నాగలదిన్నె, మాచాపురం గ్రామాల్లో ప్రధాన కార్యదర్శి భీమేష్, మండల ఉపాధ్యక్షులు అయ్యపరెడ్డి, మాచాపురం శ్రీనివాసరెడ్డి, మైనార్టీ మోర్చ మండల అధ్యక్షులు మహబూబ్‌బాష ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరి రాఘవేంద్రకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు.

# భూమిరెడ్డిని గెలిపించి ప్రభుత్వానికి బుద్ధిచెప్పండి



**నందవరం, మార్చి 4, ప్రభాతవార్తః** రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో ప్రభుత్వానికి బుద్ధిచెప్పె రీతిలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తీర్పుచెప్పాలని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మంల పరిధిలోని సోమలగుడూరు, పోనకలదిన్నె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడుతుందన్నారు. ఈనెల 13 జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా పీఠమెక్కిన నాటి నుంచి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతివర్గాన్ని మోసాలకు గురిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతియేట జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి అన్నిశాఖల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తానని ఇంతవరకు ఒక్క ఉద్యోగం కూడ ఇవ్వలేకపోయారన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ కాశీం వలి, యూనిట్ ఇంచార్జీ వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాకలి చంద్ర, రఘుమూర్తిస్వామి, బూత్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ చేతులమీదుగా రైతులకు ట్రాక్టర్‌ల పంపిణీ

**మిడుతూరు, మార్చి04, ప్రభాతవార్త ;** మండలంలోని నాగలూటి గ్రామంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఉషారాణి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంత్ర సేవా పథకం కింద మంజూరైన ట్రాక్టర్‌లు, వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు సర్పంచ్ ఉషారాణికి, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డికి, వ్యవసాయ అధికారి పీరునాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు నభిరసూల్, సర్పంచ్ మర్రి రామచంద్రుడు, చిన్న పుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, అబ్దుల్‌కరీం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**మిడుతూరు, మార్చి04, ప్రభాతవార్త ;** ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను విజయవాడలో కలిసి మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, సర్పంచ్ స్వామిరెడ్డి, మల్లు శివనాగిరెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిద్ధార్థ సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన పనులన్నీ విజయవంతంగా పూర్తి అవుతూ రాష్ట్రవ్యాప్తంగా నందికొట్కూరు నియోజకవర్గానికి కర్నూలు, నంద్యాల జిల్లాలకు పేరు, ప్రతిష్టలు పెరగాలని వారు కోరారు.

# నంద్యాల మండలాన్ని విభజన అభ్యంతరాలను 30 రోజుల్లోపు తెలపాలి -జిల్లా కలెక్టరు

**నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కేంద్రమైన నంద్యాల మండలాన్ని అర్బన్, రూరల్‌గా విభజిస్తు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి సాయిప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో నంద్యాల మండలంలో అర్బన్ ప్రాంతాలను కొన్ని గ్రామాలను నంద్యాల, మూలసాగరం, నూనెపల్లె, కొత్తపల్లె, ఊడుమాల్పురం, అయ్యలూరు, రైతునగరం గ్రామ పంచాయితీలను చేర్చారు. మిగిలిన గ్రామాలను రూరల్‌గా ఉంచారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలుంటే లిఖీతపూర్వకంగా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈగజిట్ నోటిఫికేషన్ ప్రచురించిన 30 రోజుల్లో నంద్యాల మండలాన్ని విభజించిన అభ్యంతరాలను తెలపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ప్రకటనలో తెలిపారు.

# సిద్ధరామేశ్వరకొలను పరిశీలించిన ఈఓ లవన్న



**శ్రీశైలంప్రాజేక్టు,మార్చి04,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో మార్చి 19 నుండి 23 వరకు జరుగనున్న ఉగాది మహోత్సవాల సందర్భంగా వివిద విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఈ పరిశీలనలో బాగంగా శనివారంనాడు ఈఓ ఎస్.లవన్న ఇంజనీరింగ్ అదికారులతో కలసి సిద్ధరామేశ్వర కొలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఉగాది మహోత్సవాలలో కన్నడిగులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకుంటారని తెలుపుతూ సిద్ధరామేశ్వర కొలనును కూడా సందర్శించడం జరుగుతుందన్నారు. కొలనులో ధృడమైన బారికేడింగులను వేయాలని ఇంజనీరింగ్ అదికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్యం పట్ల శ్రద్ద కనబరచాలన్నారు. అదే విధంగా భద్రతాచర్యలలో బాగంగా సంచార భద్రతా బృందం(మొబైల్ సేక్యూర్యుటి)ప్రతిరోజు సిద్ధరామప్పకొలనును పరిశీలిస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ, డిఈఈ నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.